


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,25 జూన్ 2025 | 8 పేజీలు


### రాష్ట్ర ప్రభుత్వ సూచికలకు అనుగుణంగా

# స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్

**- శాఖలవారీగా అధికారులు కార్యాచరణ అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ షాన్మోహన్**



**కాకినాడ, మేజర్‌న్యూస్** : స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సూచికలకు అనుగుణం గా శాఖల వారీగా అధికారులు జిల్లా కార్యచరణ అమలు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్వర్ణాంధ్ర కీ పారామీటర్స్‌పై, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్, వైద్య ఆరోగ్యశాఖ,ఐసిడిఎస్,వికలాంగులు వయో వృద్ధుల శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సూచికలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రా విజన్ ప్లాన్ తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, టీంసభ్యులు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేం దుకు ప్రణాళికను అమలు చేయాలన్నారు. వివిధ శాఖల వారిగా నియోజకవర్గ, మండల స్థాయిలలో పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులను పూర్తిగా అధ్యయనం చేసి,రానున్న సంవత్సరంలో ఏసెక్టర్లో అభివృద్ధి, వృద్ధిరేటు ఎలా ఉంటుందో అనే అంశంపై జిల్లా అధికారులు, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సిన అవసరం ఉందని

- తరువాయి 2లో..

### డ్రోన్ టెక్నాలజీతో

# పెట్టుబడి ఖర్చు తగ్గుముఖం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కర్నూలు వారి డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించడంలో కీలకంగా మారిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ అధికారులు, ట్రిబుల్ ఐటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలుట్రిబుల్ ఐటి వారు ప్రభుత్వాల ఆధీనంలో సాంకేతిక విద్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్,మరియు ఇతర సంబంధిత రంగాల్లో అనుభవజ్ఞులైన నైపుణ్యవంతులను తయారు చేస్తూ ఇనిస్టిట్యూట్ ఆధునిక సాంకేతికతతో కూడిన శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కోన సీమ జిల్లాలో డ్రోన్ టెక్నాలపై వీరు స్ప్రేయింగ్ స్ప్రెడర్, కెమెరా,థర్మల్ స్కానింగ్ తదితర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జిల్లాలో పది ఎకరాలు సాధారణ వ్యవ సాయ పద్ధతులను, మరో 10 ఎకరాలలో డ్రోన్ టెక్నాలజీ తో వ్యవసాయ సాగును ప్రారంభించి తొలిదశలో పైలెట్ ప్రాజెక్టుగా పెట్టుబడి వ్యత్యాసాలను బేరీజు వేయడం జరుగుతుందన్నారు. ఈసాంకేతికత పెట్టుబడి వ్యయాన్ని ఎంతవరకు తగ్గిస్తుందో అంచనా వేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ దోహదపడుతుందన్నారు. ఈ యొక్క పైలెట్ విజయవంతం అయితే జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో విత్తనాలు నాటడం, నాట్లు వేయడం, సాగు క్షేత్రాలలో చీడపీడలు, తెగుళ్లు గుర్తింపు కొరకు థర్మల్ స్కానింగ్, కెమెరాలు ద్వారా పరిస్థితులను అంచనా వేయడం, ఎరువులు, క్రిమిసంహారక

- తరువాయి 2లో..



### పేద విద్యార్థుల సంక్షేమానికి

# ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

**- యంగ్ ఇండియన్స్ ట్రస్ట్‌కు రూ.5లక్షల విరాళం**

**కాకినాడ,మేజర్‌న్యూస్** : ప్రతిభ కలిగి, ఆర్థిక సదుపాయం లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కూడదనే లక్ష్యంతో వారికి అండగా ఉండి, అన్ని విధాల ప్రోత్సహించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముందుకు వచ్చి తనవంతు సహాయం అందజేశారు. వివరాల్లోకెళ్తే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ అనే సంస్థ ప్రతి యేటా దాత సహకారంతో పేదవిద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్‌లు అంద జేయడంతోపాటు,ఉన్నత చదువులకుఆర్థిక సహాయం అందజేస్తుంది. పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా గత ఏడాదిగా ప్రతిభ కలిగిన విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తనవంతు సహాయం చేస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను గత వారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి తమసంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించి,పేదవిద్యార్థులకుసహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్‌కు రూ.5 లక్షల సహాయాన్ని ప్రకటించాగా, మంగళవారం

- తరువాయి 2లో..

### డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లపై

# అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశనం

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, సైన్స్ మ్యూజియం, అటవీ అకాడమీ ప్రారంభోత్సవం తదితర పలు కార్యక్రమాలలో గురువారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యక్రమం ఏర్పాట్లపై కలెక్టర్ పి.ప్రశాంతి దిశా నిర్దేశనం చేశారు. కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటన లో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తొలుత అఖండ గోదావరి ప్రాజెక్ట్ శంకుస్థాపన అనంతరం , రాజవోలు రహదారి మార్గంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన సైన్స్ మ్యూజియం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి దివాన్ చెరువులో అటవీ అకాడమీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జూన్ 26వ తేదీన రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన జరగనుందని తెలిపారు. అదే ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ



- తరువాయి 2లో..

### అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన ఏర్పాట్లు

# పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

**- ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులకు ఆదేశం**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : జూన్ 26వ తేదీన రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటకప్రాజెక్టు శంకుస్థాపన జరగనుందని అనంతరం దివాన్‌చెరువులో అటవీఅకాడమీ ప్రారంభోత్సవం ఉంటుందని మంత్రికందుల దుర్గేష్ స్పష్టం చేశారు. .మంగళవారం రాజమహేంద్రవరంలో స్థానిక మీడియాతో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరిలు

- తరువాయి 2లో..



# ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్లు బ్యాంకు రుణాలు కల్పన లక్ష్యం



కాకినాడ,మేజర్‌న్యూస్ : 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద జిల్లాలోని వివిధ ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్లు బ్యాంకు రుణాలు కల్పన లక్ష్యం నిర్దేశించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కన్సల్టేటివ్ కమిటీ, జిల్లా స్థాయి రుణాల లక్ష్య సాధన ప్రగతి సమీక్ష కమిటీ సమావేశాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో తొలుత కడపటి సమావేశంలో కమిటీలు చర్చించి సూచించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించి, అనంతరం 2025-26 సంవత్సర తొలి త్రైమాసంలో సాధించిన ప్రగతిపై చర్చించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరలో జిల్లాలోని వివిధ రంగాలకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ ఆర్థిక రంగాల వారిగా నిర్దేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను మించి రుణాలు కల్పించినందుకు బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. 2024-25 సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 11,460 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యానికి గాను, 13,770 కోట్లు రుణాలు కల్పించి 120.15 శాతం లక్ష్యాలను సాధించడం ముదావహమన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ, ఇతర ప్రాధాన్యతా రంగాలకు 16370 కోట్లు రుణాలు అందించే లక్ష్యాన్ని మించి 18948 కోట్లు రుణాల కల్పన ద్వారా 115.74 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో అన్ని రంగాలకు రుణాలు విరివిగా రుణాలు కల్పించి ఆర్థిక ప్రగతిలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు సహకరించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. అలాగే పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర పభుత్వాల అత్యంత ప్రాధాన్యతగా చేపట్టిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ల ఏర్పాటులో లబ్దిదారులకు రుణాల కల్పనలో బ్యాంకర్లు మరింత చొరవగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకూ ఈ ప్లాంట్ల ఏర్పాటుకు 2,262 ధరఖాస్తులు అందగా, 1,024 ప్లాంట్లకు బ్యాంకులు 20 కోట్ల 36 లక్షల మేరకు రుణాలు కల్పించాయన్నారు. సోలార్ యూనిట్లకు రుణాల కల్పన ప్రగతిని ప్రతీ వారం సమీక్షిస్తామని, తిరస్కరించే ధరఖాస్తులేవైనా ఉంటే అందుకు సవివరమైన కారణాలు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 10500 మంది మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు జారీచేయగా, 8 వేల మంది రైతులు పంట రుణాల కొరకు బ్యాంకులకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వీరందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తి పరిమితి మేరకు రుణాలు కల్పించాలని బ్యాంకులను కలెక్టర్ కోరారు. అలాగే వ్యవసాయ డ్రోన్ల ప్రోత్సహిస్తూ వాటికి కూడా విరివిగా రుణాలు అందించాలన్నారు. స్వయం సహాయ బృందాలకు నిర్దేశించిన లక్ష్యాలను మించి బ్యాంకు రుణాలు కల్పించాలని, వాటితో పాటు విద్య, హౌసింగ్ రుణాల స్థాయిని మరింత పెంచాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు కల్పించి పశుపోషణ, మత్స్య రంగాలను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ సూచనల కనుగుణంగా జూలై 1వ తేదీ నుండి 3 నెలల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పియం జన్ ధన్ యోజన, పియం జీవన జ్యోతి, పియం సురక్ష యోజనలు, అటల్ పెన్షన్ యోజన తదితర ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందేలా ప్రత్యేక కాంపెయిన్ బ్యాంకర్లు నిర్వహించాలని కోరుతూ, ఇందుకు అవసరమైన సహకారాన్ని జిల్లా, మండల అధికారులు అందిస్తారని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్, ఆర్థిక అంశాలపై అవగాహనకు ఫైనాన్షియల్ లిట్రసీ కార్యక్రమాలను అన్ని బ్యాంకులు తప్పక నిర్వహించాలని, అర్హులైన వారందరూ పియంఈజిపి, స్టాండ్ అప్ ఇండియా, ముద్రా యోజనా, పియం ఎఫ్ఎంఈ, పియం స్వానిధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని కోరారు.

2025-26 వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణః

మంగళవారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ ప్రణాళికలో జిల్లాలోని వివిధ రంగాలకు ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం 26,409 కోట్లు రూపాయిలు రుణాలు కల్పించాలని లక్ష్యం నిర్దేశించి, ఆయా రంగాలవారీగా రుణ లక్ష్యాలు ఈ విధంగా పొందుపరిచారు : వ్యవసాయ రంగానికి పంటరుణాలు 7,535 కోట్లు (ఖరీఫ్-4446, రబీ-3089), టర్మ్ లోన్లు 4076 కోట్లు, అగ్రి ఇన్ఫ్రా, యాన్సిలరీ రుణాలు 2,131 కోట్లు వెరసి మొత్తం 13,733 కోట్లు వార్షిక లక్ష్యం నిర్దేశించారు. ఎంఎస్ఎంఈ రంగానికి 6,513 కోట్లు, విద్యా రుణాలు 86 కోట్లు, హౌసింగ్ రుణాలు 377 కోట్లు, ఇతర ప్రియారిటీ సెక్టార్లకు 271 కోట్లు, నాన్ ప్రియారిటీ సెక్టార్లకు 5,429 కోట్లు రుణాలు కల్పించేందుకు లక్ష్యం చేపట్టారు. ఈ సమావేశంలో ఎమెల్సీ కర్రి పద్మశ్రీ, కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ వి.కృష్ణమాచారి, ఎల్.డి.యం. సిహెచ్.ఎస్.వి.ప్రసాద్, రిజర్వుబ్యాంకు ఎల్డిఓఎ.రామకృష్ణ, నాబార్డు ఏజియం వై.సోమునాయుడు, డిఆర్డిఏ పిడి జి.శ్రీనివాసరావు, మెప్మా పిడి బి.ప్రియంవద, వ్యవసాయశాఖ జెడి ఎన్.విజయకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# చింతూరు ఐటిడిఏ పరిధిలో ఆధార్ మెగా క్యాంపునకు మంచి స్పందన

చింతూరు,మేజర్‌న్యూస్:చింతూరుఐటిడిఏ పరిధిలో నిర్వహించబడు తున్న ఆధార్ మేగా క్యాంపులకు పీవీటీజీ కమ్యూనిటీల నుండి మంచి స్పందన లభిస్తోంది. ఈ క్యాంపుల ప్రధాన ఉద్దేశ్యం ప్రతి పీవీటీజీ వ్యక్తికి ఆధార్ కార్డు కల్పించడం మరియు అవసరమైన డొమైసెల్ సర్టిఫికెట్లు జారీ చేయడం. మంగళవారం మొత్తం 35 డొమైసెల్ సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయి. కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ మరియు ఆధార్ వివరాల మార్పు వంటి సేవలకు 70 మంది దరఖాస్తు చేసినట్లు తెలియజేశారు. ఈ క్యాంపులు చింతూరు, యటపాక, కునవరం, వి.ఆర్.పురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయ సిబ్బందికి సమన్వయ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. క్యాంపులకు హాజరైన ప్రతి పీవీటీజీలబ్దిదారునికి డొమైసైల్ సర్టిఫికెట్ జారీ చేయబడిందన్నారు. ఇటీవల ప్రారంభమైన పిఎం జన్‌మన్ మరియు ఇతర గిరిజన అభివృద్ధి పథకాల కింద ఆధార్ తప్పనిసరి అయ్యిందని, ఇప్పటివరకు ఆధార్ లేకపోవడం వల్ల పలు పథకాల నుండి దూరంగా ఉన్న గిరిజన కుటుంబాలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ క్యాంపుల సమన్వయం మరియు పర్యవేక్షణ బాధ్యతలను పిఎంయు సిబ్బంది నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకుఅన్నిచర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

మొదటిపేజి తరువాయి

నుంచి కేంద్ర మంత్రితో బయలు దేరి బొమ్మూరు సమీపంలో ఉన్న సైన్స్ మ్యూజియం ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తదుపరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ దివాన్ చెరువులో ఏర్పాటు చేసిన అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అకాడమీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

గోదావరి పుష్కరాల నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొననున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఎస్పీ అధ్వర్యంలో ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. తొలిసారి నగరంలో బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాదరణ ఉన్న నేత కావడంతో కార్యక్రమానికి ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందనీ, ఈ నేపథ్యంలో ఎటువంటి ఘటనలకు తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తంగా ఉండాలనిఅధికారులను సూచనలు చేయడం జరిగింది.పుష్కర్‌ఘాట్‌లో శంకుస్థాపన శిలాఫలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి,సభా వేదికను ఎక్కడ నిర్ణయించాలనే అంశాలపై ప్రజా ప్రతినిధులు సూచనలు, భద్రతా అంశాలను ప్రోటోకాల్ అనుసరించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్పీ, జాయింట్ కలెక్టర్ తదితరులు సైన్స్ మ్యూజియం సందర్శన ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి పరిశీలించారు. ట్రాఫిక్ మళ్లింపు, క్రౌడ్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పి డి.నరసింహ కిషోర్, డిఆర్వో టి.సీతారామమూర్తి, అదనపు ఎస్పీ మురళీకృష్ణ, ఇతర సమన్వయ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సూచికలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి తగిన విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ నరసింహనాయక్,పాడా పిడి చైత్ర వర్షిని, సీపీవో పీ.త్రినాథ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ,డిసిహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ జిల్లాకోఆర్డినేటర్, పిడి ఐసిడిఎస్,వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ టెక్నాలజీతో పెట్టుబడి ఖర్చు తగ్గుముఖం

మొదటిపేజి తరువాయి

మందులు స్ప్రేయింగ్, పంటల సాగు క్షేత్రాలలో పది రోజులకు ఒకసారి డ్రోన్ సహాయంతో క్రిమికీటకాలు వ్యాప్తి చెందకుండా పంటల వృద్ధి విధానాలు, అంచనా వేస్తూ సస్య శ్యామలంతో పంటలు అధిక దిగుబడులు సాధించేలా ఆధునిక టెక్నా లజీతో పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గోధుమ, వరి, ఆక్వారంగాలలో ఈ డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారన్నారు. అదే విధంగా ట్రిబుల్ ఐటీ వారు అండర్ వాటర్ డ్రోన్‌లు తయారు చేస్తున్నారన్నారు. షిప్‌ల సర్వేలెన్సు, వివిధ డాముల యొక్క పటిష్ట పరిస్థితులు అంచనా వేస్తున్నారని శ్రీశైలం, గోర్కల్లు జల వనరుల డాముల పటిష్ట స్థితిగతులను పరిశీలనచేశారన్నారు.ఒకే మండలంలో పదేసి ఎకరాలు పక్క పక్కన గుర్తించి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రిబుల్ ఐటీ డివిజనల్ మేనేజర్ కే.కృష్ణ నాయక్, నరేష్‌బాబునాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల సంక్షేమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

మొదటిపేజి తరువాయి

యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఐదేళ్లుగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు సహకారం అందజేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగడమూడి సత్యనారాయణ (రాజు), బాధం ఆనంద కుమార్,రాగాల ఉమామహేశ్వరరావు, కోన వెంకట్, కొండలరావు, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

మొదటిపేజి తరువాయి

వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఎస్పీ, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ తో కలిసి స్వయంగా పరిశీలించడం జరిగిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాదరణ ఉన్న నేత కావడంతో కార్యక్రమానికి ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ఘటనలకు తావు లేకుడా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించామన్నారు. పుష్కర్ ఘాట్ లో శంకుస్థాపన శిలాఫలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభ వేదికను ఎక్కడ నిర్ణయించాలనే అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాటు చక చకా జరుగుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి వచ్చిన సమయం మొదలుకొని సురక్షితంగా తిరిగి వెళ్లే వరకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు.

ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతకుముందు హేవలాక్ వంతెన, పుష్కర ఘాట్ ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. అనంతరం రాజవోలు రహదారి మార్గంలో ఉన్న సైన్స్ మ్యూజియాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పీ డి నరసింహా కిషోర్ లతో కలిసి పరిశీలన చేసి, అధికారులకి మంత్రి కందుల దుర్గేష్ సూచనలు చెయ్యడం జరిగింది.

# మొదట ప్రమోషన్లు - ఆ తర్వాతే బదిలీలు



- సచివాలయ ఉద్యోగుల సంఘం డిమాండ్
- పిఠాపురంఎండిఓకు వినతిపత్రం అందించిన సచివాలయ ఉద్యోగులు

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** మొదట ప్రమోషన్‌లు కల్పించాలని,ఆ తర్వాత బదిలీల ప్రక్రియ చేపట్టాలని, సొంత మండలాల్లో బదిలీలకు అవకాశం కల్పించాలని పిఠాపురం మండల సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఎండిఓ చిన్నారావుకు వినతి పత్రం అందించారు. ప్లకార్డులు ప్రదర్శించి తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ... జీఎస్ డబ్ల్యూఎస్ –రేషనలైజేషన్ మరియు బదిలీలు గూర్చి – గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులు, జాబ్ చార్ట్, బదిలీలు ప్రక్రియ సినీయారిటీ ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానెల్ కల్పించాలని, అనంతరం సీనియార్టీ ప్రకారం బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగులకి రావాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్ మరియు పెండింగ్ అరియర్ వెంటనే క్లియర్ చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్స్ కొరకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయవసిందిగా కోరుచున్నామన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధంగా వినియోగించుకుంటుంది అనే విషయం పై స్పష్టత ఇవ్వాలని, బదిలీ ప్రక్రియలో ఉద్యోగులు సొంత మండలాల్లో పని చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో...కాకినాడ జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, కేవన్ వివిఎమ్‌రావు,పిఠాపురం మండల సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, మండల కార్యదర్శి మిరియాలు రాజు, సురేష్, కోశాధికారి కే దుర్గాప్రసాద్, ఎన్.కాశీ విశ్వనాథ్, ప్రశాంత్ బి,ఎస్ కిరణ్, వీరలక్ష్మి, మౌనిక, వినోద్, రాజశేఖర్, రాజు, చక్రి, జె.వి ప్రసాద్,పిఠాపురం మండల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగులకు

# సొంత మండలంలోనే బదిలీ నిర్వహించాలి

### -గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయీస్ యూనియన్






**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల కు నేటివ్ మండలంలోనే బదిలీ ద్వారా పోస్టింగ్ కల్పించాలని గ్రామ వార్డు సచివాలయంఎంప్లాయిస్ యూనియన్ రాజ వొమ్మంగి నాయకులు కోరారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో యాదగిరేశ్వ రరావు, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రాలు అందజేశారు. రికార్డు అసిస్టెంట్ స్కేల్‌తో విధులు నిర్వహిస్తున్న మేము ఇతరమండలాలు వెళ్ళివిధులు హాయ్నిర్వహిం చాలంటేఈజీతాలతో ఆర్థికంగా ఇబ్బంది పడతామని నేటివ్ మండలాలలో అయితేఆర్థికఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించు కోవడం జరుగుతుంది అన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే గ్రామవార్డు సచివాలయం ఉద్యోగులను గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు అందించిన వినతిపత్రాలను ఉన్నతాధికారులదృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో, తహసిల్దార్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కిషోర్, ఎడ్యుకేషన్ మెంబర్స్ సుధీర్,సింహాద్రి,లోవప్రసాద్,సచివాలయ యూని యన్ నాయకులు, వెంకటేష్, భరత్, ఏసుబాబు, లోవరాణి, విజయకుమారి, పార్థు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువు బాధ్యతలు తీసుకున్న ఎన్నారై రమేష్





**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** కటిక పేదరికం కుటుంబాలలో కూడా చదువుల తల్లులు పుడుతూ ఉంటారు...అటువంటి వారిని గుర్తించి దాతలు ఆదుకుంటూ ఉంటారు. అదే జరిగింది ఆలమూరు మండలం బడుగువాని లంక గ్రామానికి చెందిన కోమలి రమాదేవి విషయంలో. ఈ అమ్మాయి చెముడులంక జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి పూర్తి చేసుకుంది. ఆ స్కూల్లో మొత్తం 220 మంది పదో తరగతి పరీక్షలు రాయిగా వారందరిలో 564 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది.ఇన్ని మార్కులుసాధిస్తేఆ కుటుంబం లో ఎంతో ఆనందం ఉంటుంది.

కాని ఆ కుటుంబంలో అలాలేదు.ఎందుకంటే రమాదేవి తండ్రి భాల్యంలోనే మృతిచెందగా తల్లి వ్యవసాయ కూలి పనులకువెళ్లి ఈ అమ్మాయిని ఇప్పటివరకు చదివించింది. ఈ అమ్మాయి చెల్లి మానసిక వ్యాధితో బాధపడుతుంది.ఆ కూలి పని డబ్బులతోనే మందులు కొనాలి. ఇప్పటికి ఆ అమ్మాయికి దివ్యాంగుల పెన్షన్ మంజూరు కాలేదు. అంటే మొత్తం దారిద్ర్యం ఆకుటుంబాన్ని రౌండప్ చేసింది.అటువంటి పరిస్థిలలో చదువుకు స్వస్తి చెప్పి అమ్మతోపాటు పనికి వెళ్లడం తప్ప వేరే మార్గం లేదు. అయితే రమాదేవి చదువుపై ఉన్న ఆసక్తితో పాలిటెక్నిక్‌కు దరఖాస్తు చేయగా సూరంపాలెం ఆదిత్య కళాశాలలో డిప్లమో కంప్యూటర్ ఇంజనీరింగ్ ఉచిత సీటు లభించింది. అయినప్పటికీ కాలేజీ బస్సుకు రూ.27 వేలు, పుస్తకాలు, యూనిఫామ్స్ కి రూ.25 వేలు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేదు. ఈ విషయం తెలుసుకున్న ఆ హైస్కూల్ పూర్వ విద్యార్థి దూలం శ్రీనివాస్ ఇటీవల రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు.

అయితే లంక గ్రామాల్లో ఎన్నోసేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే మడికి గ్రామానికి చెందిన అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అత్తిలి రమేష్ దృష్టికి ఈ విద్యార్థి విషయం వెళ్ళింది. వెంటనే స్పందించి ఆఅమ్మాయి చదువు పూర్తయ్యే వరకు తాను బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తన సోదరుడిని రమాదేవి ఇంటికి పంపించి చదువుకు కావాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికా నుంచి వీడియో కాల్ ద్వారా రమేష్ ఆ అమ్మాయితో మాట్లాడి ఖర్చులు సంగతి నేను చూసుకుంటాను కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకును కుటుంబానికి అండగా ఉండి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఎంతో మంచి మనస్సుతో ఆదుకునే దాత ఆశయం నెరవేరితే ఆ కుటుంబానికే కాదు ఎందరికో ఎనలేని ఆనందం కలుగుతుంది.

# సాగి జ్ఞానాంబ మెమోరియల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల బహుకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక ఎనుగుపల్లి లక్ష్మణకవి సాహిత్య పీఠానికి విజయనగరంకు చెందినసాగి జ్ఞానాంబ మెమోరియల్ బుక్ ట్రస్ట్ వారు 25 పుస్తకాలు పెద్దాపురండిఎస్‌పి డి.శ్రీహరి రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈపుస్తకాలనువిశాఖపట్టణానికి చెందిన న్యాయవాది ఉప్పలపాటి జానకిదేవి సమర్పించగా, డిఎస్‌పి సంస్థ ప్రతినిధులు డా.తాడిగడప సుబ్బారావుకు అందజేశారు.

# వరద బాధితుల కోసం కోతుల గుట్ట నుండి తాటిలంక వరకు రహదారి నిర్మించాలి



**కూనవరం,మేజర్‌న్యూస్ :** రాబోయే వరదల దృష్ట్యా కూనవరం ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం నాడు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కోతులు గుట్ట నుండి తాటిలంక వరకు రహదారి నిర్మించాలని కూనవరం గ్రామ ప్రజల తరఫున టిడిపి సీనియర్ నాయకుడు ఏడవల్లి భాస్కరరావు అధికారులకు సూచించారు. సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ వరదల సమయంలో ప్రతి గ్రామానికి బోటు సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్వాసితుల కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని బఫర్ స్టాక్ ముందుగా తెప్పించాలని నిత్యవసర వస్తువులు మందులు వరద బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజా సహకారంతో వరదబాధితులకోసం రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారి సోమయ్య అధికారులు దృష్టికి తీసుకువచ్చారు వరదల సమయంలో వరద ఉధృతినిఎప్పటికప్పుడుప్రజలకు తెలియజేయాలని సిపిఐ నాయకులు మోహన్ రావు లంబు శ్రీను అధికారులు కోరారు. అటవీశాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు సిడబ్ల్యుసి సిబ్బందిని పిలిచి మాట్లాడి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు ఎవరేంచాలని బాధితులు కోరారు.

ఈ కార్యక్రమంలో కూనవరం ఎంపీపీ రంగమ్మ కూనవరం సర్పంచ్ హేమంత్ మండలంలోని అందరు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు. శ్రీనివాస్ ఎండిఓ ప్రసాద్ కూనవరం సెక్రటరీ సురేష్ కుమార్ ఆర్ఐ సత్యనారాయణవీఆర్వోవెంకన్నపాల్గొన్నారు.

# సబ్‌జైల్‌ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి శ్రీలక్ష్మీ



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజమహేంద్రవరం కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి మంగళవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక సబ్‌జైల్‌ను సందర్శించారు. దీనిలో భాగంగా జైల్‌లో ఉన్న ముద్దాయిలతో సమావేశమై వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జైలు పరిసరాలను పరిశీలించి, భోజన వసతి, సౌకర్యాలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలకు అవసరమైన న్యాయ సహకారాన్ని అందించేందుకు జైలుసిబ్బందికృషి చేయాల న్నారు. ఈమేరకు స్థానిక మండలన్యాయసేవాధికారసంస్థ సహకారా న్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పి4 కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## -విజన్ 2047పై నియోజకవర్గస్థాయి సమావేశాలు

## వారం రోజుల్లో పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్** : విజన్ 2047 నియోజకవర్గ స్థాయి సమావేశాలను వారం రోజులలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం మిషన్ 2047, పి4లపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.... పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శుల ఎంపికపై దృష్టి పెట్టాలని సూచించారు. మార్గదర్శి,బంగారు కుటుంబాల జాబితాను రూపొందించాలన్నారు. సేవాభావం కల మార్గదర్శులను గుర్తించాలని, ప్రభుత్వం ఉన్నత ఆశయంతో రూపకల్పన చేసిన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విజన్ 2047పై ప్రతి నియోజక వర్గంలోనూ సమావేశాలు నిర్వహించాలని, ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికిఒకరివ్యూ ఫార్మేట్ రూపొందించుకోవాలని,ఆమేరకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకుని సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

**-ఆగస్టు 15న డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభం**

జీవో 57 ప్రకారం ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను నోటిఫై చేసిందని, ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు జడ్పీ భవనంలో (పాత గ్రామీణ నీటిసరఫరా కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం) కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం, లాలాచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటిని ఆగస్టు 15న ప్రారంభించనున్నామని కలెక్టర్ తెలిపారు. జీవో 58 ప్రకారం.. డివిజనల్ పంచాయతీ అధికారి (డి ఎల్ పి ఓ) విధులు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ విధుల పర్యవేక్షణ, గ్రామీణ నీటి సరఫరా శాఖ విధులు, గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణ విధులు మొదలైన వాటిని డివిజనల్ అభివృద్ధి అధికారులు నిర్వహించనున్నారని చెప్పారు. భవిష్యత్తులో అన్ని సంక్షేమ శాఖల పర్యవేక్షణ బాధ్యతలను డిడివోలకు అప్పగించనున్నారని తెలియ జేశారు.ఇప్పటికే డిఎల్పివోలు లేని డివిజన్లకు డిడిఓలని ఇన్చార్జి డిఎల్పిఓగా నియమిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఐదు డిఎల్పిఓ పోస్టుల్లో కూడా డిడిఓ లను ఇన్చార్జిలుగా నియమించారనీ తెలిపారు. జీవో 57 ప్రకారం అసిస్టెంట్ డైరెక్టర్, డ్వామా క్లస్టర్ ఆఫీసును డిడివో ఆఫీస్‌లో విలీనం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డివిజనల్ అభివృద్ధి అధికారులు (డిడివోలు) ఏ.స్లీవారెడ్డి, పి.వీణదేవి, ముఖ్య ప్రణాళిక అధికారి జేడి ఎల్. అప్పలకొండ, గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బిఎస్ గిరి, పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ బాలకృష్ణ, డిఐపిఆర్ఓ కే.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు గ్రంథాలయ సెస్ చెల్లిస్తేనే గ్రంథాలయాలకు మనుగడ

**-ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు**



**పెరవలి, మేజర్‌న్యూస్** : గ్రామపంచాయతీలు గ్రంథాలయ సెస్ చెల్లిస్తేనే గ్రంథాలయాలకు మనుగడ ఉంటుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు అన్నారు. జూన్ 24వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలోని శ్రీఇనపకోళ్ల రాఘవ రావు మెమోరియల్ శాఖ గ్రంథాలయా నికి వార్షిక తనిఖీలు నిమిత్తం వచ్చిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్ బాబు ముక్కామల శాఖా గ్రంథాలయం మరియు అనుబంధ పుస్తక పంపిణీ కేంద్రాలను 2024-25 సంవత్సరమునకు వార్షిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. గ్రామ పంచాయతీల నుండి గ్రంథాలయ సెస్ చెల్లించే విధంగాకృషి చేయవలసిందిగా సిబ్బందికి సూచించడం జరిగింది.

# కాండ్రకోటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**- పాల్గొన్న వ్యవసాయ అనుబంధ అధికారులు**

**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖాధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్ తెలుపుతూ సార్వా 2025కు రైతులందరూ సంసిద్ధం అవ్వాలని, జూలై 1వ తేది నుండి ఏలేరు కాలువ నీరు వదలడం జరుగుతుందని పేర్కొన్నారు. నేలకు అనువైన వరి వంగడాలు, స్వర్ణ, సంపద స్వర్ణ, సన్న రకాలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఎంటియు 1121, ఎంటియు 1153, ఎంటియు 1156 వంగడాలు సాగు చేయవద్దని, ఏఓ సూచించారు. మొదట, రెండవ దమ్ముకు మధ్యలో సుమారు వారం రోజుల వ్యవధి ఉండాలని, మొదటి సాలు సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసుకోవాలని, వ్యవసాయాధికారి సంజయ్‌కుమార్ తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిణి కె.సత్యశైలజ మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు పూర్తి రాయితీపై అందిస్తున్నామని, అలాగే మామిడి, జీడిమామిడి, జామ, సపోటలలో కొమ్మ కత్తిరించుకోవాలని, తద్వారా దిగుబడి పెంపొందించుకోవచ్చునని ఆమె వివరించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా బహువార్షిక పశుగ్రాసల సాగు గురించి వెటర్నరీ డాక్టర్ ఎం.భవాని వివరించారు. బ్రూస్ ఎల్లా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, దాని లాభాలు గురించి తెలిపారు. అలాగే పశువుల దాణా 50శాతం రాయితీ అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్రవంతి, గ్రామ ఉద్యాన సహాయకులు పి.దివ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భాష వల్ల సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందుతుంది

**-మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య**



**సామర్లకోట,మేజర్‌న్యూస్** : వివిధ భాషల్లో ఉండే మాధుర్యం గ్రహిస్తే ఆయా ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన ఏర్పడుతుందని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీవిద్య పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా కొత్త భాష నేర్చుకుందాం అనే కార్యక్రమానికి ముగింపు సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని తమిళ భాషపై శిక్షణ పొందిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయిరామ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ నవోదయ స్కూల్ కు చెందిన ఎం రాజ్యలక్ష్మి తమిళ భాషలో ఉండే సౌందర్యాన్ని, సౌలభ్యాన్ని వివరించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తమ పాఠశాల లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల హెచ్ ఎం. సాయిరామ కృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారులకు మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిస్పందన తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమాలు మరింతగాకొనసాగించాలని ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌రాజ్యలక్ష్మిను కమిషనర్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల పిడి పి.సుధారాణి ,టీచర్లు ఎన్. హరినాథ్, బాల శైలజ,టిపద్మావతి, లక్ష్మీదుర్గ,బేబీరాణి, దుర్గాప్రసాద్,శివమాస్టర్‌తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వీసీ ప్రసన్న శ్రీ



**రాజానగరం,మేజర్‌న్యూస్** : కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయంత్రం అమరావతిలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పాల్గొన్నారు.

కార్యక్రమ వివరాలు ఆమె తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు, అందించిన సంక్షేమం, అభివృద్ధికి చేసిన కృషిని వివరించారని వీసీ తెలిపారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్,స్వర్ణాంధ్ర- 2047, అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా రూపొందిస్తున్న ప్రణాళిలు వంటి కార్యక్రమాల్లో ఆయా జిల్లాల పరిధిలోని యూనివర్సిటీలు బాధ్యతయుతమైన, చైతన్యవంతమైన పాత్ర పోషించాలని సీఎం కోరినట్లు ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-యోగాడే కార్యక్రమాలు రికార్డులు సృష్టించాయని, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు, 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులతో ఏపీని చరిత్రలో నిలిపారని సీఎం పేర్కొన్నారు. అలాగే నన్నయ విశ్వవిద్యాలయం యోగాంధ్ర ప్రోగ్రాం విశేషాలు వీసీ తెలిపారు. యోగాంధ్ర ప్రోగ్రాంలోఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కుటుంబంలో 18662 మంది విద్యార్థులు యోగాంధ్ర ప్రోగ్రాంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. దీనికి ఫలితంగా నన్నయ విశ్వవిద్యాలయానికి తెలుగుబుక్ ఆఫ్‌రికార్డ్స్, మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్ సొంతమయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, ఆయా విశ్వవిద్యాలయాల వీసీలు అధికారులు పాల్గొన్నారు.

# విపత్తుల సమాచారం కోసం "SACHET" యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి



-ప్రజల్ని భాగస్వామ్యం చేయడం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో సమావేశం అయిన కేంద్ర బృందం

-ఎస్‌డిఎమ్ఎ సంయుక్త సలహాదారు నావెల్ ప్రకాష్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** విపత్తుల సమయంలో ఎటువంటి ప్రాణ , ఆస్తి నష్టం వాటిల్లకుండా కేంద్ర, రాష్ట్ర స్థాయిలో తీసుకున్న నిర్ణయాలపై జిల్లా స్థాయిలో అమలు చేస్తున్న తీరు, వాటికి సంబంధించి విధాన పరమైన అంశాలపై మరింతగా చర్చించే ప్రయత్నంలో భాగంగా జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సంయుక్త సలహాదారు నావెల్ ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూ ఢిల్లీ నుండి వొచ్చిన ముగ్గురు సభ్యుల జాతీయ విపత్తుల నిర్వహణ బృందం జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థ పనితీరు, నూతనంగా ప్రతిపాదించిన ఏస్ డి ఎమ్ ఎ 2025 నమూనా ప్రతిపాదనలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ వ్యవస్థ యొక్క కార్యకలాపాలపై చర్చించేందుకు, గతంలో వాటిని సమర్థవంతంగా చేపట్టడంలో ఎదుర్కొన్న లోపాలను సమీక్షించి భవిష్యత్తులో వాటిని పునరావడం కాకుండా చేపట్టేందుకు తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించేందుకు సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో గౌరవ ప్రజాప్రతినిధులు జిల్లా పరిషత్ చైర్మన్ హాజరు కావడం హర్షణీయం అన్నారు. ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2005లో రూపొందించిన మార్గదర్శకాల్లో కొన్ని మార్పులు సూచిస్తూ చేసి 2025 నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేసి, వాటిని క్షేత్ర స్థాయిలో చర్చించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దేశ ప్రధాని విపత్తుల సమయంలో ఎటువంటి ప్రాణ ఆస్తి ఉండకుండా, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను ఆకళింపు చేయడం, ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఆమేరకు ఇప్పుడు ప్రతిపాదించిన అంశాలకి తగిన ప్రాధాన్యత ఇవ్వడం, వాటిలో మీ మీ ప్రాంతాల్లో అమలుకు అనువైన వాటిని మాత్రమే సమర్థవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సి ఉంటుందన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు, అదే సమయంలో పారిశ్రామిక రంగంలో ఆదాయాలలో రూ.200 కోట్ల లాభాల్లో రెండు శాతం, రూ.500 కోట్ల లాభాల్లో 5 శాతం మేర సి ఎస్ ఆర్ ఫండ్ ఏర్పాటు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఇందుకు ఆయా సంస్థలకు తగిన సమాచారం ఇవ్వాలని, వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ పనితీరు, ప్రతిపాదనలు ఫలవంతం అయ్యే క్రమంలో జిల్లా స్థాయిలో అమలు చేయడం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన వెల్లడించారు. 2025 ఎన్ డి ఎమ్ ఎస్ ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొన్న అంశాలపై పీపీటీ ద్వారా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ముఖ్యంగా విపత్తుల నిర్వహణ విషయంలో ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేయాలని, అందుకోసం అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కింద విపత్తుల సమాచారం కోసం "హాూజనజు" యాప్ డౌన్లోడ్ చేసుకోవాలనీ, అందులో వచ్చే హెచ్చరికలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా పరిధిలో 15 లక్షల మంది మొబైల్ కనెక్ట్ కనెక్టివిటీ ఉండగా కేవలం 526 మంది మాత్రమే "సాచేట్ యాప్" డౌన్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానంలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించవలసిందిగా కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి డి డి ఎమ్ ఎ సమావేశం నిర్వహిస్తునట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే సూచనలు, హెచ్చరికలు ఎప్పటి కప్పుడు గ్రామ, క్షేత్ర స్థాయి అధికారులతో , సిబ్బంది తో కూడి తప్పనిసరిగా అవగాహన కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత జిల్లాలలో జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థ లలో మౌలిక సదుపాయాలు కల్పనపై తగిన నిధులను విడుదల చేయాల్సి ఉంటుందని సూచించారు. పిడుగులు పడేది సందర్భంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు అదే సమయంలో బహిరంగ ప్రదేశాలలో చెట్లు కింద ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని పశువుల మరణాలు ప్రాణ నష్టాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. గోదావరి నది గర్భంలో ఉన్న ముల్లకల్లంక గ్రామానికి వంతెన నిర్మాణం మధ్యలో నిలిచి ఉన్న విషయాన్ని అధికారులు కమిటీ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర బృంద సభ్యులు అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్ అభినవ్ వాల్యా, డిఆర్వో టి.సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి . భాస్కర్ రెడ్డి, రాష్ట్ర డిజాస్టర్మెంట్ డిఎస్పి సిహెచ్ పీటర్ , రెవెన్యూ వ్యవసాయ, డిఆర్డిఏ, జల వనరులు, అగ్నిమాపక, పోలీసు, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** కోటి 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించేందుకు మంజూరు కాబడిన అనపర్తి - అర్తమూరు బి.టి.రోడ్ అభివృద్ధి పనులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించకుండా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. రోడ్డు నిర్మాణ విషయమై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీరాజ్ డిఈఈ, అధికారులు పాల్గొన్నారు.

## సాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హోమ్

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** సాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలో నూతన సాధ్య ఓల్డ్ ఏజ్ హోమ్ ను ఫౌండేషన్ అధ్యక్షులు కన్నా బత్తుల అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కలిగి ఉండడం గొప్పదని, కానీ నిర్వహించడం చాలా బాధ్యతతో కూడుకున్నదని, అటువంటి బాధ్యత నిర్వహిస్తున్న కన్నబత్తులు అనిల్ కుమార్‌ను అభినందిస్తున్నామన్నారు. సాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు కన్నాబత్తుల అనిల్ కుమార్ మాట్లాడుతూ నా జీవితంలో ఒక సంఘటన చూసి చలించిపోయానని, వృద్ధులు ఎవరూ అలాంటి బాధలు పడకూడదని పెద్దాపురంలో ఒకటి నిర్మించామని, ఇప్పుడు పిఠాపురంలో ఏర్పాటు చేశామన తెలిపారు. దీనికి విచ్చేసిన అతిరథ మహారాజులకు మరియు జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటుమన్నారు.




ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, పట్టణ ప్రముఖులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా జడ్జి



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక సబ్ జైలును జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి ఎన్.లక్ష్మీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను సదుపాయాలను తదితర విషయాలపై జైలు అధికారిని ఆరా తీశారు. ఖైదీలకు ఇచ్చే మెనూ సక్రమంగా పాటించాలని సూచించారు. ఈసందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ వారి ఆరోగ్యం, భోజనం, వసతులపై అడిగి తెలుసుకున్నారు. లీగలైడ్ ద్వారా ఖైదీలకు న్యాయవాదుల నియామకం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ డి.జీవనాథం, అడ్వకేట్ టి.ఎస్.ఎస్ మోహన్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన ఎఎంసి డైరెక్టర్ జల్దాని



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురంమండలం, జి.రాగంపేట లో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు టిడిపి గ్రామ అధ్యక్షులు మరియు ఎఎంసి (వ్యవసాయ మార్కెట్ కమిటి) డైరెక్టర్ జల్దాని బాబీ (సుబ్రహ్మణ్యం), జనసేన గ్రామ కమిటి అధ్యక్షులు అడపా వెంకటేశ్వరరావు, అడ్దూరి భాస్కరరావు, గోపాలరావుల చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్కిన శ్రీనివాస్, సిఆర్‌పి వీరబాబు, కూటమి నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పాఠశాలకు ఫ్యాన్‌ను ఎఎంసి డైరెక్టర్ జల్దాని బాబీ అందజేశారు.

## నాణ్యత లేని ఆహారం - ఆరోగ్యంతో చెలగాటం

-నాణ్యతలేని ఆహారం అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

-మానవ హక్కుల కౌన్సిల్ డిమాండ్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కౌన్సిల్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ డి.వెంకటేశ్వరరావు పిఠాపురం మండలం ఎమ్మార్వో గోపాలకృష్ణను కోరారు. సభ్యులు సురేంద్ర దత్తతో కలిసి ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. కాకినాడ జిల్లా బెండపూడికి చెందిన అల్లూరి సీతారామరాజు ఇంప్లిమెంటరీ ఏజెన్సీ ద్వారా వచ్చే భోజనం నాణ్యత లేకుండా, పురుగులతో కూడిన ఆహారంప్రభుత్వపాఠశాల విద్యార్థులకు అందజేయుచున్నారని,ఆభోజనం తినలేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధిక శాతం విద్యార్థులు ఇంటి నుంచి క్యారేజ్ తెచ్చుకోవడం, లేదా ఇంటికి వెళ్ళి తినడం జరుగుతుందని, అంటే వారు పంపే భోజనం ఏవిధంగా ఉందో అధికారులు గుర్తించాలని కోరారు. నాసిరకం భోజనం చేయడం వల్ల విద్యార్థులకు ఎవరికైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. నాసిరకం భోజనం తయారు చేసి పంపి, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి కోరుతున్నామన్నారు. నాణ్యతలేని ఆహారం పంపిణీపై జిల్లా పౌరసరఫరాల కార్యాలయం వారు విడుదల చేసిన రిజోయిండరు, జరిగిన వాస్తవానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నదని, దీనిపై కూడాచర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

# కొండమొదలు ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరిస్తాం





## – సబ్ కలెక్టర్ హామీతో నిర్వాసితులు ఆందోళన విరమణ

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** నెల రోజుల్లోగా కొండమొదలు ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరిస్తామని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ హామీ ఇవ్వడంతో నిర్వాసిత గిరిజనులు ఆందోళన విరమించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికి భూమి, అడవి, సంపూర్ణమైన పునరావాసం కల్పించాలని రంపచోడవరం ఐటిడీఎ కార్యాలయం ముందు 300 మందితో కొండమొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజు కొనసాగింది. పోలవరం నిర్వాసితులకు సమగ్రమైన పునరావాసం కల్పించాలని రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ ఆఫీసులు వద్ద నిరసన కార్యక్రమాలు చేయమని ఇచ్చిన పిలుపులో భాగంగా రంపచోడవరంలో సోమవరం ప్రారంభించిన దీక్ష మంగళవారం రెండో రోజు కొనసాగించారు.ఈ నిరసన ధర్నాకి విచ్చేసిన రైతుకూలీ సంఘం(ఆం.ప్ర) రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు పోరాడుతున్నా ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. ఇప్పటి వరకు అడవిని నమ్ముకొని బతుకుతున్న ఆదివాసీలను అడవులు నుంచి గెంటి వేయడంతో సరైన ఉపాధి లేక, బతుకు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రాజధాని కోసం వేల ఎకరాల భూమిని సేకరించిన పాలకులు నిర్వాసితులకు మాత్రం భూమిని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఒకరోజు మాత్రమే జరిగిన యోగాంధ్రకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పాలకులు నిర్వాసితులను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. యోగా చేసి గిన్నిస్ రికార్డ్ సాధించడం కోసం గిరిజన బాలబాలికలను తీసుకు వెళ్ళి, సరైన సదుపాయాలు కల్పించకుండా, ఇబ్బందులకు గురి చేసిన పాలకులు గిరిజన ప్రజలను ఏ విధంగా చూస్తారు, దేనికోసం ఉపయోగించుకుంటారో అర్ధమవుతుందన్నారు. కాబట్టి గిరిజనులువారి సమస్యలు పరిష్కరించుకోవాలన్నా, హక్కులను సాధించుకోవాలన్నా పోరాటం ఒక్కటే దారి అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పిలుపు మేరకు చర్చలకు వెళ్లిన సంఘం నాయకులు, కొండమొదలు పంచాయతీ పెద్దలతో కూడిన ప్రతినిధి బృందం సబ్ కలెక్టర్ నుంచి కొన్ని హామీలు పొందగలిగారు. ఒక నెల రోజుల్లో కత్తెనపల్లి గ్రామం, మిగతా గ్రామాల ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరిస్తామని, 2017 లో కుదుర్చుకున్న ఎంఓయు ప్రకారం ఇవ్వాల్సిన 426 ఎకరాల్లో ఇప్పటికే సేకరించిన 169 ఎకరాల భూమిని అప్పగిస్తామని, నేలదోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రత్యేక పంచాయతీగా ప్రకటిస్తామని సబ్ కలెక్టర్ ఇచ్చిన హామీతో కొండమొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు ఐనాపురపు సూర్యనారాయణరావు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని ఏ ప్రభుత్వం అమలు పరచలేదన్నారు. ఆర్‌పిఐ నాయకుడు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ గిరిజనుల, దళితుల హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. రాకోట గిరిజన గ్రామ పెద్ద కుండ్ల విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ పార్క్ పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేయడం చాలా అన్యాయం అన్నారు. ఎఐకెఎంఎస్ నాయకులు రమణ, పిఓడబ్ల్యు నాయకురాలు మడకం జోగమ్మ రెండో రోజు దీక్షకు సంఘీభావంగా మాట్లాడారు. ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వంజం జోగారావు, వేట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కొండమొదలు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సమస్యల పరిష్కారం కొరకు మద్దతు, సంఘీభావాన్ని తెలియజేసిన ప్రజలు, ప్రజా సంఘాలు మానవ హక్కుల సంఘాలకు హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రము శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ, వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు వ్రతపురోహితులు, ఆలయ విభాగం అధికారి గణపతి, దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సంస్కృతి కోటనందూరు వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**కోటనందూరు, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా, కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు వాసవి క్లబ్ సంస్కృతి కోటనందూరు పలు సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎల్.వి.సతీష్ కుమార్, కటకం రత్నకుమారి, కడిమిచెర్ల భాను ముఖ్యఅతిథిలుగా విచ్చేశారు. వాసవి క్లబ్ చైర్మన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలగా వెంకటకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. మాజీ సైనికుడు కోన యర్కయ్య కు ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో పాల్గొన్న మరో సైనికుడు చుక్కల విజయ్ లకు ఘన సన్మానం చేసి మెమెంటోలు బహుకరించారు. మానసిక వికలాంగుడు ప్రగడ దుర్గా కిషోర్, మరో వికలాంగుడు అంకారెడ్డి నాగబాబు లకు ఘన సన్మానం చేశారు. చెప్పులు కుట్టుకునే కార్మికుడు గంటేడ అప్పారావు (యిర్మియా) కు ఘనసన్మానం చేసి మెమెంటో టూల్ కిట్టు బహుకరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1000 లీటర్ల వాటర్ ట్యాంకు ను బహుకరించారు. ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన బత్తుల హరిణికి వాసవి క్లబ్ వారు 5000 రూపాయలు బహుకరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా, స్నేహం, నాయకత్వం లక్షణాలు అలవర్చుకొని పేదవారికి సహాయ సహకారాలు అందిస్తామని అలాగే ఈ సంవత్సరం కూడా డాన్ టు డస్క్ 2025 ద్వారా రెండు రోజులు సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నవారికి సత్కరించుకుంటామని తెలియజేశారు. వాసవి క్లబ్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణారావును వచ్చిన అతిథులు సత్కరించగా, ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు, హై స్కూల్ చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు జీకే ఎస్ ఎస్ అప్పారావు లను ఘనంగా సత్కరించి మేమెంటోళ్లు అందజేశారు. మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ పాలూరి తాతీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా రాజబాబు, కోటనందూరు మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, కొల్లూరు వీరబాబు, బత్తుల వెంకన్న బాబు, పోలిశెట్టి శ్రీను, మాటూరి సూర్యనారాయణ, పోలిశెట్టి రాజశేఖర్, కోటనందూరు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు ఇంటింటికి చేరేలా ప్రచారం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** నరేంద్ర మోడీ సారధ్యంలో వికసిత్ భారత్ 2047 దిశగా ప్రయాణిస్తున్న తరుణంలో ఏజెన్సీ ప్రాంతంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం పట్టణంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్, రంప రోడ్డు, పరిసర ప్రాంతాలలో వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు అయిన సందర్భంగా ఇంటింటికీ కరపత్రాలు పంచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వికసిత భారత్ 2047 దిశగా ప్రయాణిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ సాధించిన విజయాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా నరేంద్ర మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని, భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం కన్వీనర్ ఈకా బుల్లి కొండల దొర, జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, కుంజం వెంకటేశ్వర్ల దొర, తుర్రం బాబురావు, మేడ శెట్టి సూర్యచంద్ర, సారపు వీరప్రతాప్ దొర, కారు లక్ష్మి, రేవుల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా గోన్నబత్తుల అరుణాకర్ బ్రహ్మ నందజీ



– జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ను కలసిన బ్రహ్మానందజీ

– ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో విధులు నిర్వహించాలన్న కలెక్టర్ షాన్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా పనిచేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా నియమితులైన గోన్నబత్తుల అరుణాకర్ బ్రహ్మ నందజీ మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్మోహన్ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో విధులు నిర్వహించాలని నాణ్యమైన వాతావరణంలో ఆహారాలు అమ్మే విధంగా ఫుడ్ లైసెన్స్ అందించడంతోపాటు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఇప్పటివరకు సమర్ధవంతంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా పనిచేసిన శ్రీనివాస్ సాధారణ బదిలీలో భాగంగా కృష్ణా జిల్లాకు బదిలీపై వెళ్లారు. జిల్లాలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

## ఏపీయుడబ్ల్యూజె జిల్లా నాయకులకు సత్కారం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీయుడబ్ల్యూజె అధ్యక్షుడుగా ఎన్నికైన మండేల బాబి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన కొర్లపాటి ప్రదీప్ కుమార్ లను నేషనల్ టొబాకో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కె.బి.ఆర్.నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు కన్వీనర్ పబ్బినీడి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, రైతు సంఘ నేత సలాది వెంకటానందం, సి.వి.రామన్, డైరెక్టర్ రవణం వేణు, కాపు సంఘాల కోఆర్డినేటర్ కె.వి.ఆర్.నాయుడు, మీడియా కోఆర్డినేటర్ గారపాటి పండుబాబు, రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు నక్కా శ్రీహరి, కల్వకొలను బాబు, బిజెపి కిసాన్ సెల్ నేత గోకరకొండ గంగన్న స్వామి, కాంగ్రెస్ నాయకుడు అప్పన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ప్రచార పత్రిక ఆవిష్కరణ




**అమలాపురం, మేజర్ న్యూస్** : నిరుద్యోగులకు, ఉద్యోగా ర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే దుకు వివిధ కంపెనీలు ఒకే వేదికపైకి వచ్చి నిర్వహించే ఉద్యోగ నియామక ప్రక్రియ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జాబ్ మేళా ప్రచార పత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా వికాస కేంద్రం, నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.గన్నవరం మండల కేంద్రం గ్రేస్ డిగ్రీ కళాశాల నందు తాహ సిల్దార్ కార్యాలయం పక్కన సుమారు 10 కంపెనీల మానవ వనరుల అభివృద్ధి అధికారుల భాగస్వామ్యంతో జాబ్ మేళా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవనోపా దులను పెంపొం దించుకోవాలన్నారు. 10 వ తరగతి నుండి పీజీ వరకు చదివిన వారికి వివిధ స్థాయిలలో ఉద్యోగాలు పొందే వెసులుబాటు ఉందన్నారు. విద్యార్హత ధ్రువపత్రాలు పరిశీలన అనంతరం ఎటువంటి పరీక్షలు, రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండానే కంపెనీల ప్రతినిధులు అక్కడికక్కడే అభ్యర్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూ చేసి, ఎంపికైనవారికి నియమకపు ఉత్తర్వులు జారీ చేస్తారన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు వెతుక్కోలేనివారికి, ఒకేచోట అనేక అవకాశాలను పొందడానికి ఇదొక చక్కటి వేదికన్నారు. అర్హులైన అభ్యర్థులను గుర్తించి, వారికి ఉద్యోగాలు కల్పించడం, నిరుద్యోగ యువతకు సరైన మార్గ నిర్దేశం చేస్తూ కంపెనీలకు అవసరమైన మానవ వనరులను అందించడం జాబ్ మేళా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, నైపు ణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరిశేషు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై అసభ్యకర పోస్టుల కేసులో ముగ్గురు అరెస్ట్



**పిఠాపురం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అవమానపరుస్తూ సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్ట్ లు చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవం-2025 కార్యక్రమంలో భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలసి పాల్గొన్న డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ను కించపరిచే విధంగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వేదికగా, అవమానకరంగా పోస్టును విడుదల చేసి, దానిని షేర్ చేసినటువంటి ఘటనపై పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేయగా... వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నమోదు కాబడిన కేసు పై కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సూచనలతో... దర్యాప్తులో భాగంగా ప్రత్యేక పోలీస్ బృందాలను రాష్ట్రములోని వివిధ ప్రాంతాలకు పంపి ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. 24 జూన్ 2025 తేదీన ముగ్గురు ముద్దాయిలను అనగా... ఏ2 గా ఉన్న... ఉప్పలగుప్తం మండలం యానాం కు చెందిన (ఏ 2) కర్రీ వెంకట సాయి వర్మ (తండ్రి) రామకృష్ణ, ఏ3 - మచిలీపట్నం మండలం వలంద పాలెం గ్రామానికి చెందిన పాముల రామాంజనేయులు (తండ్రి) చిన్న నరసయ్య, ఏ4- హైదరాబాద్ సరూర్ నగర్ సింగరేణి కాలనీకి చెందిన షేక్ మహబూబ్ (తండ్రి) షేక్ బాషా లను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

# భారీగా స్పిరిట్ మద్యం తయారీ సామాగ్రి స్వాధీనం



**- 8 మంది సభ్యుల ముఠా అరెస్ట్**



**అమలాపురం,మేజర్‌న్యూస్** :అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం కొమరగిరిపట్నంలో హైదరాబాదు నుండి అక్రమంగా తరలించి నకిలీ స్టిక్కర్లతో క్వాలిటీ బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని తయారుచేసి అమ్ముతున్న ఎనిమిది మంది సభ్యుల ముఠాను అమలాపురం ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి వారి నుండి 1060 లీటర్ల స్పిరిట్‌తో తయారుచేసిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో గల తిరుమనాథం దుర్గారావు ఇంట్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి 1065 లీటర్లు స్పిరిట్, 6000 ఖాళీ సీసాలు, 6000 ఫేక్ లేబుల్స్ ను, 6000 మూతలను మరియు తయారు కాబడిన నకిలీ మద్యం బాటిల్స్‌ను, తయారీకి ఉపయోగించిన యంత్రం, ఒక ఆటోను ఈ దాడుల్లో సీజ్ చేసి ఎనిమిది (8) మంది వ్యక్తులను అరెస్ట్ చేసారు. మద్యం తయారీకి సంబంధించిన లిక్కర్ క్యాప్స్, ఖాళీ బాటిల్స్, లేబుల్స్ అన్నియు హైదరాబాద్ నుండి ఒక వ్యక్తి కొరియర్ సర్వీస్ ద్వారా పాలకొల్లు మరియు అమలాపురం సరఫరా చేయుచున్నట్లు విచారణలో నిర్ధారనయినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక విలేకరులకు తెలియజేశారు.తదుపరి విచారణలో భాగంగా పాలకొల్లులో ఒక గోడౌన్‌లో 130 లీటర్ల స్పిరిట్‌ను మరియు కారమిల్ సిలింగ్ మిషన్ ఖాళీ కాప్స్, ఖాళీ బాటిల్స్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ స్వాధీనం పరుచుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. తదుపరి విచారణలో భాగంగా ఏసి బ్లాక్ క్లాసిక్ విస్కీ 180 ఎంఎల్ బాటిల్స్‌ను ఈ ముఠా సదరు స్పిరిట్ క్యారమిలె కలుపుకొని నకిలీ మద్యమును నకిలీ లేబుల్స్ అతికించి సీలింగ్ మిషన్ ద్వారా నకిలీమద్యం నింపిన బాటిల్స్‌కు సీలు వేసి ఎమ్మార్పీ ధర కంటే తక్కువ ధరకు అమ్ముతున్నామని ఆశ చూపుతూ అక్రమంగా మద్యం సరఫరా చేయుటకుపాల్పడ్డారని ప్రాథమికంగా నిర్ధారించడమైనదన్నారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వి.రేణుక, ఎక్సైజ్ సూపరిండెంట్ ఆర్.కే.డి.ప్రసాద్, సిఐ వీరబాబు, ఎస్ఐ రవితేజ,జి.అమరబాబు,ఎస్ఐబాలాజీ,సిఐ వి.టి.వి.వి.సత్య నారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించిన పోలీసులు

**-ప్రజలు సహకరించాలి : సిఐ సన్యాసి నాయుడు**




**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్** : రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలోనిరాజవొమ్మంగి గ్రామంలో మంగళవారం సాయంత్రం స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అల్లూరు జంక్షన్ నుండి స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు జరిగింది. ఈ సందర్భంగా సిఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో గంజాయి పండించిన, విక్రయించిన , ట్రాన్స్పోర్ట్ జరిపినచట్టపరంగా నేరమని అటువంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలానే సారాయి కాసిన, అమ్మినా అటువంటి వారి పై కేసులు నమోదు చేస్తామని పదే పదే పట్టు పడినట్లయితే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. అలా చేయడం వల్ల వారి భవిష్యత్ సర్వనాశనం అవుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి అన్నారు. మాధక ద్రవ్యాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ సన్యాసి నాయుడు కోరారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు నరసింహమూర్తి, చిన్న బాబు, పోలీస్ సిబ్బంది, గురుకుల పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, గ్రామస్తులు ఉన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం భీమవరంకు చెందిన కోటేకలపూడి నాగ రవీంద్ర కుమార్, విజయవాణి దంపతులు రూ.1,11,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామి దర్శనం చేయించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెంటెంట్ శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం అందించారు.

## ఏజెన్సీ లో గంజాయి నష్టాలపై పోలీసు ర్యాలీలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : గంజాయి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై రంప చోడవరం, మారేడుమిల్లి పోలీసులు మంగళ వారం ర్యాలీలు నిర్వహిం చారు. రంప చోడవరంలో సీఐ రవికుమార్, ఎస్ఐ వెంకట్రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్, మారేడుమిల్లి సిఐ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మారేడుమిల్లి ఎస్సై కె.శ్రీనివాస్, గుర్తేడు ఎస్ఐ పార్థసారధితో పాటు సుమారు 50 మంది మారేడుమిల్లి యువత గంజాయి డ్రగ్స్‌పై అవేర్నెస్ ర్యాలీ కండక్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువత గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండవలసినదిగా సూచిస్తూ వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించడం జరిగింది. రంపచోడవరంలో...అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో రంపచోడవరం సిఐ రవి కుమార్, ఎస్సై వెంకటరావు 50 మంది రంపచోడవరం ఆటో, జీప్ డ్రైవర్స్ మరియు యువత గంజాయి డ్రగ్స్‌పై అవేర్నెస్ ర్యాలీ కండక్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువత గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండవలసినదిగా సూచిస్తూ వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించడం జరిగింది.

# 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.17,994 కోట్లతో వార్షిక బడ్జెట్



**అమలాపురం,మేజర్‌న్యూస్** : ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని, గత ఆర్థిక సంవత్సరంతోపోలిస్తే రూ.3,706 కోట్లు అదనంగా ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సి) సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకర్లు సమన్వయంతో గేదెలు ఆవులు నిర్వహణ కొరకు రుణాలు సమృద్ధిగా అందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల డిపాజిట్ నిధులు వారి యొక్క ఆర్థిక అవసరాలకు విని యోగించుకునేందుకు బ్యాంకర్ల అవకాశం కల్పిం చాలని సూచించారు. టిడ్కో రుణాలు మూడు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో అందించాలని సూచించారు. సిడ్బి ద్వారా స్వయం ఉపాధి కొరకు ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు రుణాల కల్పన చేయాలన్నారు. బ్యాంకర్ల సమావేశాలకు ప్రభుత్వ పథకాల అమలు తీరుతనులపై పూర్తి అవగాహన ఉన్న బ్యాంకు అధికారులు మాత్రమే హాజరయ్యేలా ప్రాంతీయ మేనేజర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవం తంగా అమలు చేస్తూ ప లవంతమైన సమీక్షలు ద్వారా అర్హులందరికీ రుణాల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందిస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్య రంగానికి రూ.15,472 కోట్లు, మిగిలిన రంగాలకు రూ 2,523 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రుణ ప్రతిపాదనలు బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాం కింగ్ రంగానికి సంబంధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంక్ లింకేజ్ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2025-26 ఆర్థిక సంవ త్సరానికి వ్యవసాయ రంగానికి రూ.11,934 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.2,871 కోట్లు రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. పర్యావరణ హిత ఆర్థిక వృద్ధి చోదక పీఎం సూర్య ఘర్ పథకంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. వికసిత భారత్ 2047, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు నెరవేరాలంటే బ్యాంకుల భాగస్వామ్యం చాలా ముఖ్యమన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన స్టాండప్ ఇండియా, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన, పీఎం విశ్వకర్మ యోజన తదితర పథకాల ద్వారా చివరి మైలురాయి వరకు లబ్ధిని చేకూర్చేలా బ్యాంకులు మద్దతు అందించాలని సూచించారు. ఏపీ టిడ్కో ప్రత్యేకంగా దృష్టి సారించి లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయూత నందించాలన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం కృషిచే స్తోందని, ఇందులో బ్యాంకులు కూడా భాగ స్వాములై 100 శాతం లక్ష్యాల సాధన దిశగా కృషిచేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉందుకొని రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఉపాధి సృష్టితోపాటు పశు ఉత్పాదకతను పెంచేందుకు పాడి రైతులను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దేందుకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆర్థిక చేయూతతో ప్రోత్సహిం చాలన్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ జోగుళ్ళ వేగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ పరిధిలో రూ.14, లక్షల 60 వేల డ్వాక్రా నిధులు దుర్వినియోగంపై ఆరా తీయగా సంబంధిత ఎస్బిఐ అధికారులు సమాధానం ఇస్తూ 16 డ్వాక్రా సంఘాలకు నిధులు మంజూరు సందర్భంలో బీమా సౌలభ్యం కలిగించడం జరిగిందని మూడు నెలల కాలవ్యవధిలో తిరిగి సంఘాలకు ఆయా నిధులు జమ చేయడం జరుగు తుందని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 2025- 26 పొటెన్షియల్ వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జోనల్ అధికారి గిరిధర్, యుబిఐ రీజినల్ మేనేజర్ రంగయ్య నాయుడు, జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## దేవస్థానంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**అన్నవరం, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం యోగా ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. యోగా ప్రతి ఒక్కరు దినచర్యగా పాటించాలని, మానవ జీవితంలో యోగా అవసరమని అవయవాలు సక్రమంగా పనిచేసి జ్ఞాపకశక్తిని పెంచుతుందనీ, వయస్సుతో సంబంధం లేకుండా అందరూ యోగాన్ని పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అన్ని శాఖలలో విధులు నిర్వహించే వారు, పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ధర నిర్ణయంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్** : జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సాల్ట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన 1245.28 ఎకరాల భూములను ఇంటర్నల్ పాలసీ గైడ్ లైన్స్ (ఐజిపి) 2024 ప్రకారం రాష్ట్ర మారిటైం బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయం కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల శాఖ జారీ చేసిన ఐజిపి-2024 విధానం ప్రకారం కాకినాడ జిల్లాలో కాకినాడ, కరప, తాళ్లరేవు మండలాల పరిధిలో ఉన్న 1245.28 ఎకరాలు సాల్ట్ డిపార్టుమెంట్ భూములను రాష్ట్ర మారిటైై బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయించాల్సిందిగా డిప్యూటీ సాల్ట్ కమీషనర్, చెన్నై కోరారని, ఈ భూముల విలువను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ నిర్ణయిస్తుందన్నారు. ఈ భూములు గురజనాపల్లి, చొల్లంగి గ్రామాల్లో 626.37 ఎకరాలు, పెనుగుదురు గ్రామంలో 501.26 ఎకరాలు, కాకినాడ పట్టనం లోని జగన్నాధపురం, సాల్ట్ సూపరింటెండెంట్ ఆఫీసు ప్రాంగణంలలో 117.65 ఎకరాలు వెరసి 1245.28 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయన్నారు. ఆయా గ్రామాలు, కాకినాడ టౌన్ పరిధిలో ఉన్న సాల్ట్ భూములను సంబంధిత తాహశిల్దారులు, సబ్ రిజిస్ట్రార్లు పరిశీలన చేసి వాటి స్థితి, వాటికి మదింపు చేసిన విలువలతో నివేదిక కమిటికీ అందజేయాలని జెసి ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్ఓ జె.వెంకట్రావు, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, జడ్పి, పంచాయితీరాజ్, కుడా, రిజిస్ట్రేషన్ అధికారులు, కరప, తాళ్లరేవు, కాకినాడ అర్బన్ తహశిల్దారులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణంలో కొరవడిన పర్యవేక్షణ

### - ప్రభుత్వ ఆశయానికి తూట్లు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : ప్రభుత్వం ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించాలన్న ప్రభుత్వం లక్ష్యంతో ముందుకెళ్తుండగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం నీరుగారుతుంది. మండల కేంద్రం ఆత్రేయపురం బండారు కాలనీలో 84 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణం పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తున్నారు. పనుల్లో డొల్లతనం కనబడుతుంది. పునాదుల్లో నీరు ఉండగా కాంక్రీట్ పనులు చేయడం అందరిని విస్తు గొలిపేలా చేస్తోంది. అధికారులు పర్యవేక్షణ లేకుండా కూలీలు పనులు చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పది కాలాలపాటు మన్నాల్సిన వాటర్ ట్యాంకులు ఇలాంటి పనుల వల్ల మూణ్ణాళ్ళ ముచ్చటగా మిగిలిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వాటర్ ట్యాంక్ నిర్మాణంలో ప్రధానమైన బేస్మెంట్ నిర్మాణం ఇంజనీరింగ్ సామర్థ్యాలుకు అనుగుణంగా అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరగవలసి ఉండగా ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వాటర్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యత లోపించే అవకాశం ఉందని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని, ప్రభుత్వ ఆశయం నెరవేరేలా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఈ కట్టడం పది కాలాలపాటు మంనేలా నిర్మించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఏడుగురు విద్యార్థులు ఎంపిక

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీకి ఆత్రేయపురం మండలం నుండి ముఖ్యంగా విద్యార్థునులే ఎంపిక కావడం విశేషం. ర్యాలీ వెలిచేరు వాడపల్లి అంకంపాలెం జడ్పీ పాఠశాలలకు చెందిన రావి మౌనిక, పెండెం లలిత నాగేశ్వరి, కొప్పెల్ల భారతి, గుబ్బల కావ్య సాయి జానకి, సింగడాల రామ సంజన సోమి జ్ఞాన సత్యశ్రీ, అన్నందేవర హర్షిత చంద్ర విద్యలు ఎంపికయ్యారు. సందర్భంగా వీరిని ఎంపీపీ కుండా అన్నపూర్ణ ఎంపీడీవో వెంకట్ రామన్, ఎంఈఓ వరప్రసాదరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తదితరులు ప్రశంసించారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కాశీ అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో సన్మానం



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రావులపాలెం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 2025 సంవత్సరం టెన్త్ పరీక్షా ఫలితాలలో రావులపాలెం మండల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను, తల్లితండ్రులను సన్మానించి శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ద్వారా నగదు, మెమెంటోలు అందజేశారు. మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీకి సంస్థ సభ్యుడు నందం రాజారమేష్ 10,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. రెండవ ర్యాంకు సాధించిన కోలపల్లి యశస్విని నాగశ్రీకి సంస్థ సభ్యురాలు కొండల పార్వతి 5,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. మూడవ ర్యాంకు సాధించిన అత్తిలి పూజితకి సంస్థ సభ్యురాలు కొవ్వూరి ప్రశాంతి 5,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు మరియు గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్ చైర్మన్లు కోట సోమేశ్వరరావు, నందం సత్యనారాయణ పాల్గొన్నారు.